www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ఆనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

## విద్యాలయాలంటే దేవాలయాలు ఇక్కడ రాజకీయాలు ఉండకూడదు




**విద్యాకానుక కిట్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**పేరూరు ఎంజేపి బాలుర గురుకుల పాఠశాలలో విద్యా కానుక కిట్ల పంపిణీ**

**పదిలో 580మార్కులు సాధించిన వారికి రూ.10వేల ప్రదానం**

**అనంతపురం,జూలై05.అక్షర టైమ్స్:–** విద్యాలయాలంటే దేవాలయాలని.. ఇక్కడ రాజకీయాలు ఉండకూడదన్నదే మా ప్రభుత్వ ఉద్దేశ్యమని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరు మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో ఆమె విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు కూడా పాల్గొన్నారు. గతంలో పాఠశాల అభివృద్ధికి తనవంతు లక్ష రూపాయలు ప్రకటించిన ఎమ్మెల్యే సునీత అందుకు సంబంధించిన నగదును అందజేశారు. ఆ తర్వాత విద్యార్థులకు ఎంజేపీ పాఠశాల సొసైటీ మొదటిసారిగా ట్రాక్ సూట్, ట్రాక్ షూస్ తో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కానుక కిట్లను అందజేశారు. విద్యార్థులకు అందించిన కిట్లను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. ప్రతి ఒక్కరూ దీనిని జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. అనంతరం పేరూరు కు చెందిన రామాంజినేయులు పదవ తరగతిలో 580 కి పైగా మార్కులు సాధించగా రూ.10వేల చొప్పున పారితోషికం ప్రకటించారు. ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా విద్యార్థులకు ఆ నగదును అందజేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి కార్పొరేట్ కు ధీటుగా రాణించినందుకు వారిని అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నసనకోట బాలికల పాఠశాల తరహాలోని ఇక్కడ కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ రెండు పాఠశాలలు జిల్లాకే కాకుండా రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలన్నదే తమ లక్ష్యమన్నారు. విద్య కోసం ఈ ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని.. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో లాగా రాజకీయాలకు తావు లేకుండా విద్యా కానుక కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. మండలంలో ఉన్న నాయకులు, వివిధ రంగాల్లో స్థిరపడిన వారు పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

## జూలై 14 ఫ్యాప్టో పికెటింగ్‌ను జయప్రదం చేయండి

**మండలాల్లో విస్తృత ప్రచారం నిర్వహించండి.**

**ఫ్యాప్టో అనంతపురం జిల్లా శాఖ**




**అనంతపురం,జూలై05.అక్షర టైమ్స్:–** రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు టెట్ రద్దు, 12వ పీఆర్సీ అమలు, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటన, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏల విడుదలతో పాటు ఇతర ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం జూలై 14న అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీ, పికెటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఫ్యాప్టో అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఆర్.శ్రీనివాస్ నాయక్, జిల్లా సెక్రటరీ జనరల్ బి.పురుషోత్తం, జిల్లా కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొని ఉద్యమ కార్యాచరణపై సవివరంగా చర్చించారు. ప్రతి మండలంలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, ఉద్యమ అవసరాన్ని ఉద్యోగులు--ఉపాధ్యాయులకు వివరించడం, జూలై 14న అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ, పికెటింగ్‌కు అధిక సంఖ్యలో హాజరయ్యేలా సమన్వయం చేయడం, మండలాల వారీగా బాధ్యతలను అప్పగించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లాలోని అన్ని మండలాల నాయకత్వం వెంటనే ప్రచార కార్యక్రమాలను ప్రారంభించి, ఉద్యోగులు--ఉపాధ్యాయులను సమీకరించి జూలై 14 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో ఫ్యాప్టో కో–చైర్మన్ ఓబులేషు, సెక్రటరీ వెంకటరత్నం, అక్కులన్న, ట్రెజరర్ రెహమాన్, కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, రవీంద్ర, మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డితో పాటు సభ్య సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు సూర్యుడు, వెంకటసుబ్బయ్య, పాతిరెడ్డి, రాజశేఖర్, శంకరమూర్తి, అశోక్ నాయక్, రామకృష్ణ, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**అనంతపురం,జూలై05.అక్షర టైమ్స్:–** పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, తమ తమ సబ్జెక్టుల్లో 100కు 100 మార్కులు సాధించిన విద్యార్థులను తీర్చిదిద్దిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక ఎన్‌జీఓ హోమ్ లో నిర్వహించిన "ఆత్మీయ గురు సత్కారం" కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, ఇన్‌చార్జి డీఈఓ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డే వెంకట్ మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంచేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను సత్కరించడం అభినందనీయమన్నారు. ఇన్‌చార్జి డీఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా రాత్రింబవళ్లు శ్రమించిన ఉపాధ్యాయుల ప్రతిభను గుర్తించి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని గౌరవించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటిక జయరాం మాట్లాడుతూ.. గత మే నెలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని 63 మండలాల నుంచి సత్కరించామని తెలిపారు. విద్యను ప్రోత్సహించడం, ప్రతిభను గుర్తించి గౌరవించడం సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజా రమేష్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు మాధవ్, జిల్లా కార్యదర్శి రవికుమార్, యుటీఎఫ్ నాయకులు రమణయ్య, పీఎస్‌హెచ్ఎం అధ్యక్షులు గోవిందరెడ్డి, ఆడిటర్ ఆంజనేయులు, ఆర్పీపీ అధ్యక్షులు యర్రిస్వామి, విజయ, విజయకుమార్, ఆంజనేయులుతో పాటు పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మిస్తాం

**ఎమ్మెల్యే పరిటాల సునీత**

**పీఎం ఆవాస్ యోజన పథకంపై అధికారులతో సమావేశం**

**11వేల మంది లబ్ధిదారులను ప్రాథమికంగా గుర్తింపు**

**పథకంలో పొరపాట్లకు తావివ్వొద్దని అధికారులకు ఎమ్మెల్యే సూచన**



**అనంతపురం,జూలై05.అక్షర టైమ్స్:–** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంపై సమీక్ష చేశారు. ఇప్పటి వరకు ఇళ్లు లేని వారు ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు.. వంటి అంశాల గురించి ఆరా తీశారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాల్లో సుమారు 11వేల మంది లబ్ధిదారులను ప్రాథమికంగా అర్హులుగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు గ్రామసభలు నిర్వహించి.. లబ్ధిదారులను గుర్తించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు. ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మించే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. గత ప్రభుత్వంలో లాగా ఎక్కడా పార్టీలు చూడమని.. అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఇళ్లు లేని వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రధానమంత్రి మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే సునీత వివరించారు.

## దుర్గంధం భరించలేకున్నాం విద్యార్థుల ఆవేదన



**ధర్మవరం,జూలై05.అక్షర టైమ్స్:–** పట్టణములోని కాయగూరల మార్కెట్ వద్దగల మునిసిపల్ సెంట్రల్ ప్రాథమిక పాఠశాల ముందు భాగాన ఎక్కడబడితే అక్కడ మూత్రము, తీవ్ర వాసన గల చెత్తను వేయడంతో పాఠశాల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించినా కూడా ఫలితం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా చెత్తను పూర్తిగా వేయడం వలన, పందులు కుక్కల బెడద అధికమైందని తెలిపారు. దీంతో విద్యార్థులకు కుక్కలు, పందులు ఎక్కడ కొరుకుతాయో అని తల్లిదండ్రులు కూడా బాధలు వ్యక్తం చేస్తున్నారు. కావున మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టి శాశ్వతంగా పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

## బూదిగుమ్మలో అభివృద్ధి శంఖారావం రూ.91 కోట్ల పనులకు శ్రీకారం







**ఉరవకొండను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం: మంత్రి పయ్యావుల కేశవ్**


**ఉరవకొండ,జులై05.అక్షర టైమ్స్:–** నియోజకవర్గంలోని బెళుగుప్ప మండలం బూదిగుమ్మ గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" పేరుతో విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభకు ముందు బూదిగుమ్మ--రామసాగరం ప్రాంతంలో రూ.91 కోట్లతో నిర్మించనున్న 18 కిలోమీటర్ల రహదారి, నూతన వంతెన నిర్మాణానికి మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, డ్యామ్ ముంపు కారణంగా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వంతెన నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏడాదిలోపు వంతెన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి కుటుంబంలో అభివృద్ధి ఫలాలు చేరినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న మంత్రి, రైతుకు సాగునీరు, యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఉపాధి అవకాశాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలోనే ప్రతి ఎకరాకు సాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, బెళుగుప్ప మండలంలోనే 40 వేల ఎకరాలకు నీరు అందిస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. "తల్లికి వందనం", "అన్నదాత సుఖీభవ", ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మత్స్యకార భరోసా, పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గడువులోపు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఉరవకొండ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ పనిచేస్తానని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు.

## వెంకటేశ్వర గురుస్వామి సేవలు ఎప్పటికీ మరువలేనివి



**ఉరవకొండ,జులై05.అక్షర టైమ్స్:–** అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ సంస్థ లో పని చేస్తూ ఇటీవల కన్నుమూసిన కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన ప్రముఖ అయ్యప్ప వెంకటేశ్వర గురుస్వామి చిత్రపటానికి విజయవాడ నగరంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం కమిటీ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్ మాట్లాడుతూ, వెంకటేశ్వర గురుస్వామి ఎన్నో సంవత్సరాలుగా అయ్యప్ప దీక్షను ఆచరిస్తూ, అనేక మంది మాలధారులకు ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా సేవలందించారని కొనియాడారు. అయ్యప్ప సేవలో నిమగ్నమైన అలాంటి గురుస్వామి ఇటీవల పరమపదించడం ఎంతో బాధాకరమని, ఆయన లేని లోటు అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ సంస్థకు తీరని లోటుగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. అనంతరం సభలో పాల్గొన్న సభ్యులు వెంకటేశ్వర గురుస్వామి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో దుద్దెకుంట తిప్పేస్వామి, రాయచూర్ రవి, శివతాండవం ఆచారి, గొల్ల రవి యాదవ్, మహేష్, అంకె శ్రీధర్, అమర్‌నాథ్‌తో పాటు వెంకటేశ్వర గురుస్వామి శిష్యబృందం మరియు అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదిస్తున్నమెట్టు అనంత వెంకట్రామిరెడ్డి



**రాయదుర్గం,జూన్05.అక్షర టైమ్స్:–** రాయదుర్గం పట్టణంలో మాజీ కౌన్సిలర్, మరియు కో ఆప్షన్ నెంబర్ కె.వి శ్రీనివాసులు దంపతుల ఆహ్వానం మేరకు నేషనల్ ఫంక్షన్ హాల్ నందు రిసెప్షన్ ఫంక్షన్ హాల్లో నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు మెట్టు గోవిందరెడ్డి, మరియు అనంత వెంకటరామిరెడ్డి రిసెప్షన్ వేడుకలకు హాజరై రాయదుర్గం నియోజకవర్గం వేడుకల్లో పాల్గొని నూతనదంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు తెలిపారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు సూచించారు.పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గౌని ఉపేంద్ర రెడ్డి, పోరాళ్ళ శిల్ప, వైఎస్ఆర్సిపి నాయకులు పో రాళ్ల శివ, మేకల శ్రీనివాసులు, చందన రామాంజనేయులు మాజీ కౌన్సిలర్ కృష్ణ వేణి, శారదా దేవి, గౌని లావణ్య, మరియు ఉషారాణి, గోల్డ్ ఇస్మాయిల్, మల్లారెడ్డి, శ్రీరామ రెడ్డి, మరియు తెలుగుదేశం నాయకులు పూజారి శివ ప్రసాద్, అన్నే బసవరాజు, ఎస్ ఆర్ ఎస్ సత్యనారాయణ, కిష్టప్ప, జిలాన్ భాష, ఆనంద్ రెడ్డి, డాక్టర్ షబ్బీర్, కమతం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పామిడిలో ఘనంగా గురు పూజోత్సవ నిర్వహణ





**పామిడి,జూలై05.అక్షర టైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలోని వాసవి కళ్యాణమండపంలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జోనల్ సంఘ చాలాక్ హిమాకర్ మాట్లాడుతూ జాతీయ జీవనానికి హిందూ సంస్కృతికి ప్రత్యేకగా నిలిచిన పరమ పవిత్ర భగవద్వాయానికి నిరంతరం దీక్ష బద్దులమై మనసు, నువ్వు ధనము అన్ని తల్లికి సమర్పించే భావనఘను నిర్మాణం చేసే శుభదరణమే గురుపూజోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి, విశ్వనాథ్,జోజోడేకుమార్, బివి.రత్నమయ్య, బొల్లు శ్రీనివాసులరెడ్డి, జె.శ్రీనివాసులు,పట్రా శ్రీనివాసులు, చౌడయ్య, మేస్త్రి పుల్లయ్య, మనోజ్ కుమార్, అంజినాయక్, కుమారస్వామి,బద్రీ, రవి, రామాంజనేయులు,ఉపేంద్ర, పుంజానాగరాజు, హనుమంతరెడ్డి, సుధాకర్, శివ,రాఘవస్వామి, విద్యామందిరం ఉపాధ్యాయబృందం,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ



**అనంతపురం,జూలై05.అక్షర టైమ్స్:-** సమాజ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ముందుండాలని సి.ఎస్.ఐ చర్చి పాస్టర్ బెన్ హర్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సి.ఎస్.ఐ చర్చి ఆవరణలో తెలుగుదేశం క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు మూడు చక్రాల వీల్‌చైర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాస్టర్ బెన్ హర్ బాబు మాట్లాడుతూ.. సమాజంలోని నిరుపేదలు, దివ్యాంగుల సంక్షేమం కోసం ఈటె స్వామిదాసు చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. దివ్యాంగులకు ఎంతటి సహాయం చేసినా అది తక్కువేనని, వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసం నింపేలా ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ భాస్కర్, పాస్టర్ సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ రాజు, పరిటాల శ్రీరామ్‌లపై తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలపై ఎస్సీ సెల్ ఆగ్రహం

### "వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోకపోతే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతాం" ముదిగుబ్బ ఎస్సీ సెల్ హెచ్చరిక



**ముదిగుబ్బ,జులై05.అక్షర టైమ్స్:-** అనంతపురం జిల్లా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఎంఎస్ రాజు, పరిటాల శ్రీరామ్ లను లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలను ముదిగుబ్బ ఎస్సీ సెల్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజల ఆదరణ పొందిన నాయకులపై ఆధారరహిత ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం సరికాదని మండిపడ్డారు. ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంఎస్ రాజు, పరిటాల శ్రీరామ్‌లపై వ్యక్తిగత విమర్శలు చేయడం వెనుక రాజకీయ కక్షే కారణమని ఆరోపించారు. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలతో రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇటీవల భూ కబ్జాలు, అక్రమాలపై వస్తున్న ఆరోపణల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని ఎస్సీ సెల్ నాయకులు పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు ఇక సాగవని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని హెచ్చరించారు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకుని ప్రజలకు, సంబంధిత నాయకులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సాకే రంగనాయకులు, ముదిగుబ్బ మండల కార్యదర్శి నరసింహులు, నాయకులు రవి, అదేప్ప, నాగభూషణ, క్రిష్టప్ప, జగ్గు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమం

### సాధారణ స్వయంసేవక్ గా పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం,జులై05.అక్షర టైమ్స్:-** పట్టణములోని ఆర్యవైశ్య కొత్త సత్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సాధారణ స్వయంసేవకుగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఎస్సై, బలిజ సంఘం అధ్యక్షులు కదిరింటి శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం ప్రధాన వక్త నల్లప్ప మాట్లాడుతూ నేటి సమాజంలో గురువు యొక్క ఆవశ్యకత గూర్చి తెలియజేశారు అదేవిధంగా వేదాలను సరళీకృతం చేసి సామాన్య మానవులకు అర్థమయ్యే విధంగా చేసినా వేద వ్యాస జీవిత విశేషాలను కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్క స్వయం సేవకులు తన, మన, ధన ,పూర్వకంగా సమర్పణ ,త్యాగ భావన కలిగి ఉండాలని సమాజసేవ చేయాలని తెలిపారు. సమాజ సేవ చేయాలని వారు తెలిపారు. పంచ పరివర్తనలో భాగంగా ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని, కుటుంబ విలువలు కలిగి ఉండి రాజ్యాంగమును గౌరవించాలని తెలిపారు. పౌర విధులను పాటించాలని, కులాలు అన్ని ఒకటే అని, మనమంతా భారతమాత పుత్రులు అని తెలిపారు. దేశాన్ని విశ్వ గురువు స్థానానికి తీసుకొని పోవడానికి ప్రయత్నం జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ప్రచార ప్రముఖ వివేకానంద జిల్లా ప్రచారక్ వీరప్రసాద్ సహకార దర్శి శరత్ బాబు ఖండా కార్యదర్శి నరసింహులు ఉపాధ్యాయ ప్రముఖ అన్నం అరవింద్ చెన్నా రంగనాథ్ విజయభాస్కర్ తో పాటు అధిక సంఖ్యలో స్వయంసేవకులు పాల్గొన్నారు.


# విద్యార్థి ఉద్యమాలే ఊపిరి పోరాటమే చిరునామా











### గ్రౌండ్ లెవల్ నుంచి జిల్లా స్థాయి నాయకత్వం వరకు కె.పి సల్మాన్ ఖాన్ ప్రయాణం
### విద్యార్థి సమస్యలపై నిరంతర పోరాటం..
### వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆందోళనలతో ప్రత్యేక గుర్తింపు
### టీఎన్ఎస్ఎఫ్‌లో చురుకైన నాయకుడిగా ఎదిగిన కదిరి యువ నాయకుడు

**కదిరి,జూలై05.అక్షర టైమ్స్:-** రాజకీయాల్లో పదవులు సంపాదించడం కంటే ప్రజల మనసులు గెలుచుకోవడం కష్టం. ముఖ్యంగా విద్యార్థి రాజకీయాల్లో నిలదొక్కుకోవాలంటే సమస్యలపై అవగాహన, పోరాడే తత్వం, నాయకత్వ లక్షణాలు, ప్రజల మధ్య నిత్యం ఉండే స్వభావం అవసరం. ఈ లక్షణాలతోనే టీఎన్ఎస్ఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పి. సల్మాన్ ఖాన్ జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారని పార్టీ నాయకులు, విద్యార్థి వర్గాలు చెబుతున్నాయి. కళాశాల గేట్ల వద్ద మొదలైన ఆయన ప్రయాణం నేడు జిల్లా వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలకు ప్రతీకగా మారిందని ఆయనతో కలిసి పనిచేసిన నాయకులు పేర్కొంటున్నారు. విద్యార్థి సమస్య ఏదైనా సరే ముందుండి స్పందించడం, అధికారులను నిలదీయడం, అవసరమైతే నిరసన కార్యక్రమాలకు నాయకత్వం వహించడం ఆయన పని విధానంగా మారిందని చెబుతున్నారు.

**విద్యార్థి సమస్యలే ప్రధాన అజెండా**

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఆలస్యం కావడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలు, హాస్టళ్లలో వసతుల కొరత, ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకుల కొరత, పరీక్షల నిర్వహణలో ఇబ్బందులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కొరత... ఇలా ప్రతి అంశాన్ని విద్యార్థుల తరఫున ప్రస్తావిస్తూ పలు సందర్భాల్లో అధికారులకు వినతిపత్రాలు అందించడం, నిరసనలు చేపట్టడం, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు నిర్వహించడం ద్వారా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేశారని టీఎన్ఎస్ఎఫ్ శ్రేణులు చెబుతున్నాయి ఆయన నాయకత్వంలో అనేక విద్యార్థి సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం పెరిగిందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

**చంద్రబాబు అరెస్ట్ తర్వాత దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన కదిరి ర్యాలీ**

అప్పటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అనంతరం రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు జరిగిన సమయంలో కదిరిలో నిర్వహించిన విద్యార్థుల భారీ ర్యాలీ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మార్గదర్శకత్వంలో,కదిరి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ సహకారంతో,టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పి. సల్మాన్ ఖాన్ సమన్వయంతో నిర్వహించిన ఆ ర్యాలీలో వందలాది మంది విద్యార్థులు, యువత, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ముస్లిం మహిళా విద్యార్థినులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు సంఘీభావం ప్రకటించడం ఆ ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన ఈ ర్యాలీ వీడియోలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం పొందాయి. కదిరిలో జరిగిన ఈ ఉద్యమం చూసి ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో విద్యార్థి శ్రేణులు కూడా నిరసనలకు ముందుకు వచ్చాయని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పేర్కొంటున్నారు. కదిరి నుంచి ప్రారంభమైన ఆ ఉద్యమ స్ఫూర్తి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలకు మరింత ఊపునిచ్చిందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

**గ్రౌండ్ లెవల్‌లో చురుకైన నాయకత్వం**

కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామాలు, కళాశాలలు, హాస్టళ్లు తిరుగుతూ విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం సల్మాన్ ఖాన్ ప్రత్యేకతగా చెప్పబడుతోంది. విద్యార్థులు ఫోన్ చేసినా, సమస్య చెప్పినా వెంటనే స్పందించే నాయకుడిగా ఆయనకు పేరు వచ్చిందని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

**వైసీపీ ప్రభుత్వ కాలంలో ఉద్యమాలకు ఊపు**

అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు సంబంధించిన పలు అంశాలపై టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో సల్మాన్ ఖాన్ చురుకైన పాత్ర పోషించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిరుద్యోగుల సమస్యలు, విద్యా రంగంలో ఉన్న లోపాలు, పరీక్షల నిర్వహణ, ప్రభుత్వ విధానాలపై పలు సందర్భాల్లో నిరసన కార్యక్రమాలకు నాయకత్వం వహించారని పేర్కొంటున్నారు. విద్యార్థి హక్కుల కోసం రాజీపడకుండా పోరాడిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని సహచరులు చెబుతున్నారు.

**డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలోనూ ముందంజ**

విద్యార్థి సమస్యలకే పరిమితం కాకుండా యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడంపైనా కె.పి. సల్మాన్ ఖాన్ ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'డ్రగ్స్‌కు నో చెప్పండి' అవగాహన కార్యక్రమానికి టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పూర్తి మద్దతు ప్రకటిస్తూ, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ తో కలిసి "సే నో టు డ్రగ్స్ " పోస్టర్‌ను ఆవిష్కరించారు. కళాశాలలు, యువత, విద్యార్థుల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. "మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే యువత భవిష్యత్తు బంగారుమయం అవుతుంది" అనే సందేశాన్ని సమాజానికి చేరవేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. యువతకు ప్రేరణగా విద్యార్థులు చదువుతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, సమస్యల పరిష్కారానికి రాజ్యాంగబద్ధ మార్గాలను అనుసరించాలని సల్మాన్ ఖాన్ తరచూ సూచిస్తారని ఆయనతో కలిసి పనిచేసిన విద్యార్థులు చెబుతున్నారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించడంలో ఆయన చొరవ చూపారని పేర్కొంటున్నారు.

**పదవికంటే సేవే లక్ష్యం**

పార్టీలో పదవి ఒక బాధ్యత మాత్రమేనని, ప్రజల విశ్వాసమే అసలైన గౌరవమని భావిస్తూ విద్యార్థి సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న నాయకుడిగా కె.పి. సల్మాన్ ఖాన్ ఎదిగారని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అంటున్నారు. కళాశాల నుంచి కార్యాలయం వరకు, గ్రామం నుంచి జిల్లా కేంద్రం వరకు ప్రతి సమస్యను తన సమస్యగా భావించి స్పందించే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించిందని చెబుతున్నారు.

**రేపటి నాయకత్వంపై ఆశలు**

శ్రీ సత్యసాయి జిల్లాలో యువ నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో కె.పి. సల్మాన్ ఖాన్ పాత్ర కీలకమని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. విద్యార్థి ఉద్యమాల్లో సంపాదించిన అనుభవం భవిష్యత్తులో ప్రజా జీవితంలో మరింత పెద్ద బాధ్యతలు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాలు అంటే కేవలం విమర్శలు కాదు... ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే మార్గం కావాలని నమ్మే నాయకుడిగా ఆయనను అనుచరులు అభివర్ణిస్తున్నారు. విద్యార్థుల ఆశయాలు, యువత ఆకాంక్షలు, ప్రజాసేవ అనే మూడు సూత్రాలనే తన రాజకీయ ప్రయాణానికి పునాదిగా చేసుకుని ముందుకు సాగుతున్న కె.పి. సల్మాన్ ఖాన్, కదిరి రాజకీయాల్లో యువ నాయకత్వానికి ఒక ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. "విద్యార్థుల సమస్య వినిపిస్తే ముందుండే నాయకుడు... ఉద్యమం అవసరమైతే వెనుకడుగు వేయని నిర్వాహకుడు... ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని నమ్మిన యువ నాయకుడు" ఇదే కె.పి. సల్మాన్ ఖాన్ గురించి ఆయనతో కలిసి పనిచేసిన వారి అభిప్రాయం. విద్యార్థి రాజకీయాల నుంచి ప్రజా రాజకీయాల వైపు అడుగులు వేస్తున్న ఈ యువ నాయకుడి ప్రయాణం రానున్న రోజుల్లో ఏ మలుపు తిరుగుతుందో చూడాల్సి ఉంది. అయితే విద్యార్థుల సమస్యలపై స్పందించిన నాయకుడిగా, ఉద్యమాల్లో ముందుండే నిర్వాహకుడిగా, టీఎన్ఎస్ఎఫ్‌కు జిల్లాలో బలమైన స్వరంగా నిలిచిన వ్యక్తిగా కె.పి. సల్మాన్ ఖాన్ పేరు మాత్రం ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు సంపాదించిందని ఆయన సహచరులు విశ్వసిస్తున్నారు.

# ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో 37 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

### రూ.16 లక్షల సీఎంఆర్ఎఫ్ సహాయాన్ని 37 మంది లబ్ధిదారులకు అందజేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్
### ప్రజా సేవలో మరో అడుగు.. 37 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక చేయూత
### ఆరోగ్య ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుంది
### ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరిస్తాం... ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం: మంత్రి సత్యకుమార్ యాదవ్





**ధర్మవరం,జూలై05.అక్షర టైమ్స్:-** ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని వేగంగా అందించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నానని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆదివారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు మంత్రి సత్య కుమార్ యాదవ్ అందజేశారు. ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 37 మంది లబ్ధిదారులకు రూ.16,00,447/- లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రమాదాలు, ఇతర ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తుందని మంత్రి పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్య చికిత్సల కోసం అప్పుల పాలవకుండా వారికి ప్రభుత్వం అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా, వాటి పరిష్కారానికి వేగంగా స్పందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సలకు దూరమవుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక పెద్ద భరోసాగా నిలుస్తోందన్నారు. ధర్మవరం నియోజకవర్గం నుంచి వచ్చే ప్రతి అర్హమైన దరఖాస్తును ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా మంజూరు అయ్యేలా తన కార్యాలయం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. ప్రజలకు ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరుకోవాలన్నదే తమ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి ప్రభుత్వ సహాయాన్ని అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం అదే వేదికపై మంత్రి సత్యకుమార్ యాదవ్ జనతా వారధి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జనతా వారధి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నాం. ప్రజల విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ప్రజలకు సేవ చేయడమే మా రాజకీయాల లక్ష్యం. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ అందుబాటులో ఉంటాం అని పేర్కొన్నారు.

# దేశానికి దశ దిశ దిక్సూచి బిజెపి మాత్రమే మంత్రి సత్యకుమార్






**పామిడి,జూలై05.అక్షర టైమ్స్:-** గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని పామిడి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ప్రక్కన మన ఊరు-మన జెండా అను ప్రతిష్టాత్మకమైన మనఊరు మనజెండా కార్యక్రమంలో భాగంగా బిజెపి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదివారంబిజెపి జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారతీయజనతపార్టీనే భారతదేశానికి దశ దిశ దిక్సూచి అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిరంతరం దేశాభివృద్ధి, దేశ పరువు ప్రతిష్టలు, గౌరవప్రఖ్యాతలు పట్ల పట్టుదల కృషి చేత ప్రపంచ స్థాయిలో ముక్కున వేలేసుకునే విధంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఇప్పటి పరిస్థితులలో అన్ని విధాల దేశం నష్టపోలేదని, శత్రు దేశాల అరాచకాలు విలయతాండవం చేసేవని, ఆర్థికంగా నష్టాల్లో కూరుకుపోయే వాళ్ళం అన్నారు. ఈ విషయాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు గ్రహించారని దేశాన్ని ఇంకా కొన్ని దశాబ్దాలు పాలించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. నాయకులు,కార్యకర్తలు సమైక్యంగ పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పామిడి బిజెపిమండల అధ్యక్షులు చౌహాన్ అంజనాయక్. ప్రధాన కార్యదర్శి కుమారస్వామి. కత్రిమల నరేష్. రాజశేఖర్ గౌడ్ పవన్ కుమార్, మనోజ్ కుమార్, పూజారి లక్ష్మీదేవి, సుందరయ్య,బెస్త నరేంద్ర,బాల్కొండ వీరాంజనేయులు యాతం వెంకట్రామిరెడ్డి,చిన్నరాయుడు సుబ్రహ్మణ్యం. కొత్తూరు రామ్మోహన్,చౌడయ్య, మేస్త్రి పుల్లయ్య, పుంజా నాగరాజు,హనుమంతరెడ్డి, పట్రా శ్రీనివాసులు,సుధీర్.కూటమి నాయకులు పెరమసాని రామాంజనేయులు, రవి, ఈశ్వరయ్య,పెద్దిరెడ్డి,ఓబులేష్, ముసలిరెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ధర్మ ప్రచారమే ధ్యేయం సేవే లక్ష్యం.!

**ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర నూతన కమిటీ**

**అయ్యప్ప చరిత్రను భక్తులకు చేరవేయడమే లక్ష్యం: బెల్లపు హరిప్రసాద్**

**శబరిమలలో నిరంతర అన్నదాన సేవలు కొనసాగిస్తాం: అయ్యప్పదాస్**



**అనంతపురం,జులై05.అక్షర టైమ్స్:–** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం విజయవాడ నగరంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సమావేశాన్ని అయ్యప్ప స్వామి పూజ, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం గత రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాల వివరాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైచంద్ర సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా రెండేళ్ల పదవీకాలానికి నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా సీతారామ్ గురుస్వామి, ఉపాధ్యక్షులుగా గురునాథ్, వీరాస్వామి, ప్రధాన కార్యదర్శిగా జైచంద్ర, సహాయ కార్యదర్శిగా బ్రహ్మయ్య, జోనల్ కార్యదర్శులుగా రాయచూరు రవికాంత్, రామమూర్తి, ఖజానాదారుగా నాగార్జున రాజు, వాలంటీర్ కమాండర్‌గా ప్రభాకర్ రావు, ప్రజాసంబంధాల అధికారిగా (పీఆర్ఓ) గొల్ల రవి యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్, జాతీయ కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను లంక బాబు గురుస్వామి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి చరిత్ర, ఆచారాలు, సంప్రదాయాలను భక్తులకు సంపూర్ణంగా తెలియజేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రస్తుతం పంపాలో ఇరుముడి కట్టుకొని అనేక మంది భక్తులు ఇరుముడిలోని నెయ్యిని ట్యాంకుల్లో వేస్తున్నారని, అలా చేయకుండా ప్రతి భక్తుడు స్వయంగా అయ్యప్ప స్వామికి నెయ్యాభిషేకం చేయించాలని సూచించారు. అప్పుడే అయ్యప్ప దీక్ష సంపూర్ణ ఫలితాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. అలాగే తొలిసారిగా మాలధారణ చేసే భక్తులకు గురుస్వాములు సంప్రదాయాలు, నియమాలు, దీక్ష విశిష్టతను పూర్తిగా వివరించాలని కోరారు. జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ మాట్లాడుతూ, శబరిమలలోని నారాయణతోడ్ అన్నదాన మండపంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా గత ఇరవై సంవత్సరాలుగా నిరంతరంగా అన్నదానం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం లోటు బడ్జెట్‌లోనే సేవలు నిర్వహిస్తున్నప్పటికీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని చెప్పారు. గత ఏడాది సుమారు ఐదు లక్షల మంది భక్తులు అన్నదానాన్ని స్వీకరించారని పేర్కొన్నారు. శబరిమల ఆలయం తెరిచి ఉన్న ప్రతి రోజూ నారాయణతోడ్ అన్నదాన మండపంలో అన్నదాన సేవలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో గురుస్వాములు, అయ్యప్ప భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కదిరి యూనిటీ జైత్రయాత్ర.!








**కదిరి క్రికెట్ పోటీల్లో అదరగొట్టిన యువ ఆటగాళ్లు**

**లెదర్ బాల్‌లో యూనిటీ ఘన విజయం**

**టెన్నిస్ బాల్ విభాగంలో కదిరి టైటాన్స్,యంగ్ స్టార్స్ సత్తా**

**కదిరి,జూలై05.అక్షర టైమ్స్:–** కదిరి ప్రభుత్వ ఎస్టిఎస్ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏసీఏకోచ్ నజీర్ పర్యవేక్షణలో ఆదివారం క్రికెట్ సందడితో కళకళలాడింది. కదిరి మండల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లెదర్ బాల్, టెన్నిస్ బాల్ పోటీలు ఉత్కంఠభరితంగా సాగగా, యూనిటీ, కదిరి టైటాన్స్, కదిరి యంగ్ స్టార్స్ జట్లు అద్భుత ఆటతీరుతో విజేతలుగా నిలిచాయి. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో యువ ఆటగాళ్లు కనబర్చిన ప్రతిభ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

**123 పరుగులకే ప్రత్యర్థి ఆలౌట్**

లెదర్ బాల్ విభాగంలో టాస్ గెలిచిన ఏడీసీఏ–ఏసీఏ క్యాంపు జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే యూనిటీ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని కేవలం 123 పరుగులకే ఆలౌట్ చేశారు. అహ్మద్, ఆజరు చెరో రెండు వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటింగ్‌ను దెబ్బతీశారు.

**అహ్మద్–ఆజహర్ జోడీ మెరుపులు**

124 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యూనిటీ జట్టు ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించింది. అహ్మద్ (40), ఆజరు (38) పరుగులతో బాధ్యతాయుతంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చారు. కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి ఘన విజయాన్ని నమోదు చేశారు.

**టైటాన్స్, యంగ్ స్టార్స్ జోరు**

టెన్నిస్ బాల్ విభాగంలో జరిగిన మరో రెండు మ్యాచ్‌ల్లో కదిరి టైటాన్స్ జట్టు పింక్ పాంథర్స్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో కదిరి యంగ్ స్టార్స్ జట్టు కదిరి వారియర్స్‌ను ఓడించి తమ సత్తా చాటింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ పోటీలు ప్రేక్షకులకు మంచి వినోదాన్ని పంచాయి.

**సీనియర్ క్రీడాకారుల ప్రోత్సాహం**

పోటీలను సీనియర్ క్రీడాకారులు, కదిరి క్రికెట్ క్లబ్ (కేసీసీ) సభ్యులు బాషా, కాటం శివ, రామకృష్ణ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ క్రికెటర్లకు శిక్షణ అందిస్తున్న కోచ్ నజీర్‌కు కదిరి క్రికెట్ క్లబ్ సభ్యులు టీ–షర్ట్స్ అందజేసి సత్కరించారు. ప్రతి ఆదివారం నిరంతరంగా క్రికెట్ పోటీలను నిర్వహిస్తూ యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను పలువురు సీనియర్ క్రీడాకారులు అభినందించారు. అనంతరం పాల్గొన్న ఆటగాళ్లకు అల్పాహారం ఏర్పాటు చేసి క్రీడాస్ఫూర్తిని చాటారు.

**ప్రతిభకు వేదికగా క్రికెట్ పోటీలు**

ఇలాంటి పోటీలు గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే కాకుండా క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, పోటీతత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని సీనియర్ క్రీడాకారులు పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరింత విస్తృత స్థాయిలో పోటీలను నిర్వహించి ప్రతిభావంతులైన ఆటగాళ్లను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం,జూలై05.అక్షర టైమ్స్:–** రాయదుర్గం పట్టణం 28 వార్డులో తహసిల్దార్ రోడ్ వెనుక భాగమున నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టడమైనది ఈ కార్యక్రమంలో కలశ స్థాపన గణపతి హోమం జలాధివాసం నవగ్రహోమం చేసి స్వాముల ద్వారా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమంలో పొబ్బతి నాగరాజు అండ్ బ్రదర్స్ సర్వేయర్ వంశీ గోవర్ధన్ మంచి మంజు మనోజ్ స్థానిక శాసనసభ్యు డు కాలవ శ్రీనివాసులు వార్డించార్జ్ పోరాళ్ళు ధనార్ధన మ మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టంకశాల హనుమంత తదితరులు వార్డు ప్రజలు పరిసాల పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది తధానంతరము పాల్గొన్న వారందరికీ భోజన వసతి కూడా కల్పించడం జరిగింది

# మీ ఓటు మీహక్కు మీబాధ్యత కాపాడుకోండి: ఆర్డీవో

**గడువులోపు ఫారం సమర్పించకపోతే ఓటు గల్లంతే**






**పామిడి,జూలై05.అక్షర టైమ్స్:–** గుంతకల్ నియోజకవర్గం లోని పామిడి పట్టణంలోని యంగమనాయుడు కాలనీ, మహదేవయ్య కాలనీలలో ఆదివారం ఆర్డీఓ ఆకస్మిక తనిఖీలు. ఈ సందర్భంగా ఆయా కాలనీలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ కొనసాగుతూ ఉన్నదని, ఈ ప్రక్రియ జులై 14 వరకు గడువు ఉందని అంత లోపల మీకు అందిన ఎన్యూమరేషన్ ఫారంను పూర్తిచేసి గడువు లోపల మీ ప్రాంతం బిఎల్ఓ ఇవ్వాలని అలా ఇవ్వని ఎడల జూలై 21న విడుదల అయ్యే ముసాయిదా ఓటర్ల జాబితాలో మీ పేరు లేకపోయే అవకాశం ఉందని మీ ఆలస్యం వల్ల మీ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆలస్యం చేయకుండా ఈరోజే కారం పూర్తి చేసి సమర్పించడం మంచిదన్నారు. తక్షణమే మీ ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు, తీసుకొని వచ్చి మీకు ఫారం అందించిన వివిఎల్ఓను తక్షణం కలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో తేజోష్ణ, డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణ, వీఆర్వో గోపాల్ రెడ్డి,బిఎల్ఓలు ప్రమీల, రవికుమార్, వీఆర్వోలు, వీఆర్ఏలు,అంగన్వాడీ వర్కర్లు ఆశా వర్కర్లు ఓటర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# కుమార్తె లగ్నపత్రిక సుముహూర్త వేడుక



**గుంతకల్,జూలై05.అక్షర టైమ్స్:–**ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చిన్న కుమార్తె మరియు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ మరియు అనంతపురం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు కుమారుడు వివాహ సుముహూర్త లగ్నపత్రిక వ్రాయించు కార్యక్రమం గుంతకల్లు పట్టణం తిలక్ నగర్ నందు వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు గుమ్మనూరు జయరాం మరియు పూల నాగరాజు కుటుంబ సభ్యుల మధ్య అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె లగ్న పత్రిక సుముహూర్తం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వేద పండితులు కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి లగ్నపత్రిక రాయడం జరిగింది.ఈ సందర్భంగా ఇరువురి కుటుంబాలు మిఠాయిలు తినిపించుకుని ఘనంగా లగ్న పత్రిక సుముహూర్త కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు అలాగే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరులు గుంతకల్ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి మరియు గుమ్మనూరు శ్రీనివాసులు ,ఎమ్మెల్యే తనయుడు యువనేత గుత్తి మరియు పామిడి టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మరియు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మనూరు వెంకటేష్, కార్మిక శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మరియు గుమ్మనూరు నారాయణ గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా శ్రీధర్ గౌడ్**







**హిందూపురం,జూలై05.అక్షర టైమ్స్:–** స్థానిక రోటరీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం సాయంత్రం ఐఎంఏ హాల్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో హిందూపురం రోటరీ క్లబ్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపూర్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. అధ్యక్షులుగా శ్రీధర్ గౌడ్ , కార్యదర్శిగా విజయ్ కుమార్, మహిళా విభాగానికి అధ్యక్షురాలుగా విద్యా మార్కాపురం, కార్యదర్శిగా స్వాతి ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గవర్నర్ త్రివిక్రమ్ జోషి, మరియు సహాయ జిల్లా గవర్నర్ నరేందర్ రెడ్డి నూతన కార్యవర్గంచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మరెన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించాలని వారు తెలియజేశారు. నూతన అధ్యక్షుడు గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా రోటరీ క్లబ్ కార్యదర్శిగా విధులు నిర్వహించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని వాటిలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సహకారంతో ఎంజిఎం గ్రౌండ్ లో బల్లలను ఏర్పాటు చేసి వాకింగ్ వచ్చేవారు విశ్రాంతి తీసుకునేందుకు ఎంతో అనుకూలంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో కూడా మరెన్నో శాశ్వతమైన సేవ కార్యక్రమాలు కమిటీ సభ్యుల దాతల సహకారంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఆయన అభిమానులు మిత్రులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పేట వెంకటరమణ స్వామి దేవాలయ చైర్మన్ భగీరతి నవీన్ చంద్ర, ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్, దాసప్ప కళాకారులు రాజు, రామకృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ అంజప్ప, తదితరులు పాల్గొని శ్రీధర్ గౌడ్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పామిడి మండల ప్రజలకు

# విజ్ఞప్తి చేసిన విద్యుత్ శాఖ ఏఇ





**పామిడి,జూలై05.అక్షర టైమ్స్:–** ఎపి వాతావరణశాఖ హెచ్చరికల ప్రకారం భారీ ఈదురుగాలులు వీస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యుత్ శాఖ అధికారి మధుసూదన్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ భారీ ఈదురుగాలుల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడే అవకాశం ఉందని,విద్యుత్ స్తంభాలు ఒరిగి క్రిందకు పడే అవకాశం ఉందన్నారు. తెగిపడిన విద్యుత్ తీగలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గరగా వెళ్లవద్దు లేదా తాకవద్దు.విద్యుత్ స్తంభాలు, తీగల సమీపంలో అనవసరంగా నిలబడవద్దు. విద్యుత్ సంబంధిత ప్రమాదాలు గమనించిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించండని ఆయన తెలిపారు.

## దుర్గంధం భరించలేకున్నాం విద్యార్థుల ఆవేదన



**ధర్మవరం,జూలై05.అక్షర టైమ్స్:–** పట్టణములోని కాయగూరల మార్కెట్ వద్దగల మునిసిపల్ సెంట్రల్ ప్రాథమిక పాఠశాల ముందు భాగాన ఎక్కడబడితే అక్కడ మూత్రము, తీవ్ర వాసన గల చెత్తను వేయడంతో పాఠశాల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించినా కూడా ఫలితం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా చెత్తను పూర్తిగా వేయడం వలన, పందులు కుక్కల బెడద అధికమైందని తెలిపారు. దీంతో విద్యార్థులకు కుక్కలు, పందులు ఎక్కడ కొరుకుతాయో అని తల్లిదండ్రులు కూడా బాధలు వ్యక్తం చేస్తున్నారు. కావున మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టి శాశ్వతంగా పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

# పీఏబీఆర్ ఇన్‌టేక్ వెల్‌లో మంత్రి ఆకస్మిక తనిఖీ

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**


**జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి బాధ్యులపై చర్యలకు ఆదేశం**

**తాగునీటి సరఫరాలో అలసత్వం సహించేది లేదని మంత్రి హెచ్చరిక**



**ఉరవకొండ,జులై05.అక్షర టైమ్స్:–** ఉరవకొండకు తాగునీటిని సరఫరా చేస్తున్న పీఏబీఆర్ (పండమేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్) డ్యామ్‌లోని ఇన్‌టేక్ వెల్‌ను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా మోటార్లు నిలిపివేసి ఉండటంతో పాటు అక్కడ ఒక్క అధికారి గానీ, ఉద్యోగి గానీ అందుబాటులో లేకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నీటి ఎద్దడి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో డ్యామ్‌లో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ ఉరవకొండకు తాగునీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఓఅండ్ఎం (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడి నుంచే జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించిన మంత్రి, బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి విషయంలో ఎలాంటి అలసత్వాన్ని ప్రభుత్వం సహించదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసిపి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి



**గుంతకల్,జూలై05.అక్షర టైమ్స్:–**ప్రతినిధి గుమ్మనూరు హరి గుత్తి మండలం ఊటకల్లు గ్రామంలో నూతన వధువుల నివాసం నందు జక్కల చెరువు గ్రామానికి చెందిన జె.రామాంజినేయులు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసిపి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి మరియు వైసిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిఎస్పి వెంకటరామయ్య కుమార్తె వివాహం పిఎమ్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగింది



**గుంతకల్, జూలై 05. అక్షర టైమ్స్:–** ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు గల పి ఎం ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ నందు డీఎస్పీ వెంకటరామయ్య కుమార్తె వివాహం ఘనంగా జరిగింది ఈ వేడుకకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి , మాజీ మున్సిపల్ చైర్మన్ రామలింగప్ప , వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్స్ ఎమ్మెల్యే ఎన్.గాదిలింగప్ప కుమారుడు ఎన్.గాదిలింగేశ్వర బాబు (చిన్న బాబు) ,మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి , (ADCC) మాజీ చైర్మన్ పామిడి వీర,వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.